

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఉమ్మడి వరంగల్**

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 26 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 19


# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



హనుమకొండ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: ఇంటర్మీడియెట్ పరీక్షలు బుధవారం ప్రశాంతం గా ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రం ఎక్కడ ఉందో తెలియక గతంలో విద్యార్థులు కొంత ఇబ్బందులకు గురయ్యే వారు. కానీ ప్రస్తుతం హాల్ టికెట్ వెనుక ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే సెంటర్ లోకేషన్ రావడంతో విద్యార్థులు నేరుగా ఉదయం 8 గంటలకే మిగతా 2లో..





## అకాల వర్షం రైతన్నకు
# అపార నష్టం

### బీభత్సమైన గాలివానకు నేలమట్టమైన మొక్కజొన్న మిర్చి పంట

గూడూరు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో బుధవారం రోజు సాయంత్రం గాలివానతో కురిసిన బీభత్సమైన గాలివాన కు మండలంలోని అనేక గ్రామాలలో మొక్కజొన్న మిర్చి పంటలకు అపారమైన నష్టం కలిగింది మండలంలోని దామరవంచ గ్రామంలో వందల ఎకరాల మొక్కజొన్నలు వందల ఎకరాల మిర్చి పంటలు నేలమట్టమయ్యాయి.ఆరుగాలం కష్టపడ్డ రైతుకి ఆఖరికి కన్నీళ్లు మాత్రమే మి మిగిల్చిందని మిగతా 2లో..

## బంజారాల సంక్షేమం కోసం
# ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

అన్ని రంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలి

సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని బంజారా కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని రంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర పం చాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క మిగతా 2లో..

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



3లో



2లో

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కు అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత

ఇండియా-సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యురాలిగా ఎంపికైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




# బంజారాల సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేక దృష్టి



మొదటి పేజీ తరువాయి..

అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ గుడి హరిత హోటల్ పక్కన తెలంగాణ ప్రభుత్వం సద్గురుసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, బంజారా కులస్తులు భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో ప్రభుత్వం వారి సంక్షేమం కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. సమావేశానికి ముందు సీతక్క బంజారా భాషలో మాట్లాడి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకోవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ముందుగా ములుగు బంజారాల కుల పెద్ద పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారాలకు మద్దిమడుగు లో 20 ఎకరాల స్థలంలో గుడి నిర్మాణం కోసం కేటాయించినందుకు, ములుగు జిల్లా గట్టమ్మ వద్ద సుమారు 20 గుంటల స్థలం, ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపినందుకు ములుగు జిల్లా బంజరాల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక గోవింద్ నాయక్, పూజారులు రమేష్ గిరి మహారాజ్, కిషన్ మహారాజ్, ఐటిడిఏ అధికారి జనార్ధన్, రాహుల్, బంజారా కులస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.











## అకాల వర్షం రైతన్నకు అపార నష్టం



మొదటి పేజీ తరువాయి..

లక్షల కొద్ది పెట్టుబడి పెట్టి వ్యవసాయం మీద ఆధారపడుతున్న రైతులు ఏం చేయాలో దిక్కుతోచక విలవిలలాడుతున్నారు. దామరవంచ రైతు మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్ మాట్లాడుతూ తాను నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట ఎకరం మిర్చి పంట గాలివానకు నేలమట్టం అయ్యాయని చాలా మంది రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న రైతులకు చివరికి కన్నీళ్లను మాత్రమే ఈ గాలి వాన మిగిల్చిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గాలివానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



మొదటి పేజీ తరువాయి..

చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేశారు.

**నేటి నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు...**

నేటి నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల్లో భాగంగా గురువారం విద్యార్థులకు రెండవ సంవత్సరం పరీక్ష జరగనుంది. విద్యార్థులు ఉదయం 8 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కు అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత

### ఇండియా-సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యురాలిగా ఎంపికైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కు అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియా–సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యురాలిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను గౌరవనీయ లోక్సభ స్పీకర్ నామినేట్ చేశారు. ఈ మేరకు లోక్సభ సెక్రటేరియట్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశం – సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ఈ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు లోక్సభ స్పీకర్ కు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. భారత్–సౌదీ అరేబియా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ నామినేషన్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి గర్వకారణమని, అంతర్జాతీయ పార్లమెంటరీ వేదికపై తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు

# పటిష్ట చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

### మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై వివిధ శాఖల అధికారులు, యూనివర్సిటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం

హనుమకొండ, ఫిబ్రవరి. 25, మేజర్ న్యూస్ సూర్య: గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, యూనివర్సిటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కూడిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు వివిధ శాఖలు తీసుకుంటున్న చర్యల గురించి శాఖల వారీగా చర్చించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. గంజాయి, ఇతర





మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై వీలైనంత ఎక్కువగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిర్వహించే సమావేశాల్లోను మత్తు పదార్థాల వాటిల్లే అనర్థాలపై అవగాహన కల్పించాలని డీఈవో కు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనేలా చూడాలని అన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో నెలలో ఒకరోజులో కొంత సమయాన్ని మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయించే వారి సమాచారాన్ని అందజేయాలని సూచించారు. వివిధ శాఖల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, డీఈవో ఎల్. వి. గిరిరాజ్ గౌడ్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు నరసింహారావు, ప్రశాంత్ రెడ్డి, సతీష్ బాబు, ఎన్సీడీపీఓ డాక్టర్ శ్రీనివాస్, డీ డబ్ల్యు ఓ విశ్వజ, కేఎంసీ నుండి డాక్టర్ సంధ్య, డాక్టర్ అనిత రెడ్డి, ఎన్ఐటీ , కేయూ, ఎస్సార్ యూనివర్సిటీలతో పాటు కిట్స్, వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

### బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

### చిన్నారుల బాల్యాన్ని పరిరక్షించుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్టీవో , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు.





బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అడిషనల్ డి సి పి రవి, ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్.ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్, షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లాల కో -ఆర్డినేటర్ శిరీష, జ్యానేశ్వరి, జమున, ప్రశాంతి, కల్పన, గాయత్రి, చామంతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ లో డిమాండ్ ఉన్న

# పంటలు సాగు చేయాలి

### రైతులకు, సర్పంచులకు అవగాహన సదస్సు

### జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్ సూర్య,ఫిబ్రవరి 25మేజర్ న్యూస్):రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. బుధవారం తొర్రూరు, నర్సింహులపేట, నెల్లికుదురు,గార్ల, డోర్నకల్ మండలాల సర్పంచులకు జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఆయిల్ పామ్,ఉద్యాన,కూరగాయలు,పండ్లు,పూలు, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, పుట్టగొడుగులు, తేనెటీగల పెంపకం మరియు రాయితీల పై సర్పంచులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.పథకం పేరు యూనిట్ రాయితీ రూ. ఆయిల్ పామ్ పథకం ఆయిల్ పామ్ విస్తరణ, మొక్కలకు ఎకరం రూ,11,600 వేలు మొదటి సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు రూ, 4,200వేలు రెండవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ,అంతర పంటల సాగు రూ,4,200 వేలు,మూడవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు రూ,4,200వేలు,నాలుగవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు రూ,4,200వేలు,బిందు సేద్యం రూ,22,518 వేలు,మొత్తం రాయితీ రూ,50,918 వేలు,సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ - ఎంఐడిహెచ్ పండ్ల తోటల విస్తరణ కరం మామిడి రూ,19,200 వేలు,బొప్పాయి రూ,7,200 వేలు,రూ,నిమ్మ 19,200 ే లు,రూ,జామ 19, 200వేలు ,డ్రాగన్ ఫ్రూట్ రూ,64,800వేలు,అవకాడో రూ,12,000వేలు,హైబ్రిడ్ కూరగాయలు రూ,9,600 వేలు, పూలు ఎకరం రూ,8వేలు,కోకో 4,800,మామిడి తోటల పునఃరుద్ధరణ 9,600 వేలు, రాష్ట్రీయ కృషి వికాస యోజన -ఆర్ కేవివై శాశ్వత పందిర్ల నిర్మాణం అర ఎకరం రూ,50వేలు, పట్టు పరిశ్రమ మల్బరీ సాగు - షెడ్ నిర్మాణంతో కలిపి రెండు ఎకరాలు 5లక్షలు, అంతేకాకుండా నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు సూచించారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు.అంతేకాకుండా బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉద్యాన కళాశాల డాక్టర్ ప్రీతం గౌడ్, డివిజనల్ పంచాయతీ అధికారులు ఆర్. పుల్లారావు, ఎన్ స్వరూప మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ, కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు.వరంగల్ జిల్లాకు త్వరలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్, విమానాశ్రయం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన




వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# వార్షిక పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు సన్నద్ధం కావాలి

**వంద శాతం ఫలితాలు సాధించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కాజీపేట మండలం రాంపూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



కాజీపేట, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధమై మంచి ఫలితాలు సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఏడు, పదో తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన పలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో బోర్డుపై పాఠ్యాంశానికి సంబంధించిన వివరాలను రాయించారు. ఇంగ్లీషులో రాయడం, చదవడం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల సమీపిస్తున్నాయని, విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబంధించి పూర్తిస్థాయిలో సన్నద్ధత కావాలని అన్నారు. వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఏం వండుతున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు వంట చేశారని అడిగారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఎంఈవో మనోజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం తొర్రూరు పట్టణంలో తమ అధికారిక కార్యక్రమాలు ముగించుకుని పాలకుర్తి వైపు ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలోని వెలికట్టే గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు.ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న





భార్యాభర్తలు అనుకోకుండా కిందపడడంతో గాయాలపాలయ్యారు. పరిస్థితిని గుర్తించిన వెంటనే ఎమ్మెల్యే తమ వాహనాన్ని నిలిపి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని పరామర్శించి, ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అత్యవసరంగా వైద్య సహాయం అందించాల్సిన అవసరం ఉందని భావించిన వారు తక్షణమే పోలీసులకు సమాచారం ఇచ్చి, వారి సహకారంతో గాయపడిన దంపతులను సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అవసరమైన వైద్యసహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ ఘటనను చూసిన స్థానికులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల స్పందనకు ప్రజలు ప్రశంసలు కురిపించారు.



## చెల్పూర్ మిల్లెట్ యూనిట్ ఉత్పత్తులకు

# హైదరాబాద్ క్యూ మార్ట్‌లో మార్కెటింగ్

### మహిళా సంఘాలకు నగర మార్కెట్ ఆదాయ వృద్ధికి కొత్త దిశ

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : గణపురం మండలంలోని చెల్పూరు మహిళ మిల్లెట్ యూనిట్ ద్వారా తయారుచేసిన పోషకాహార తినుబండారాలను హైదరాబాద్లోని క్యూ మార్టులో విక్రయిం చేందుకు ఒప్పందం కుదిరినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధ వారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులతో పాటు హైదరాబాద్ నుండి వచ్చిన క్యూ





మార్ట్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా తయారవుతున్న నాణ్యమైన ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం జిల్లా యంత్రాంగం లక్ష్యమని తెలిపారు.చెల్పూరు మహిళ మిల్లెట్ యూనిట్లో తయారవుతున్న మిల్లెట్ పౌడర్, మిల్లెట్ రైస్, మిల్లెట్ ఉప్మా రవ్వ, రాగి లడ్డు, నువ్వుల లడ్డు వంటి పోషకాహార పదార్థాలు క్యూ మార్ట్లో విక్రయించబడనున్నాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తయారవుతున్న ఉత్పత్తులకు నగర మార్కెట్ అందుబాటులోకి వస్తుందని, తద్వారా మహిళా సంఘాల ఆదాయం పెరగడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని కలెక్టర్ వివరించారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే కాకుండా, ఆరోగ్యకరమైన మిల్లెట్ ఆహారాలను ప్రజలకు అందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బాలకృష్ణ, క్యూ మార్ట్ ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ చిన్న చూపు

కాంగ్రెస్ వర్గపోరుతో అభివృద్ధికి నోచుకోని కొమ్మాల జాతర

ఆదాయం ఉన్నా.. అభివృద్ధి శూన్యం

కొమ్మాల దేవస్థానానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు - డా. పగడాల కాళీప్రసాద్ రావ్

బీజేపీ జిల్లా అధ్యక్షులు - కొలను సంతోష్ రెడ్డి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - విజయ్ చందర్ రెడ్డి

గీసుగొండ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని,మండలంలోని కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న వర్గపోరుతో కొమ్మాల జాతర అభివృద్ధికి నోచుకోవడంలేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు ఆరోపించారు.కొమ్మాల గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసురు విజయ్ చందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ సభ్యులు గట్టికోపుల రాంబాబు,మండల అధ్యక్షులు కొంగర రవి తదితరులు బుధవారం పరిశీలించారు.అనంతరం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా.కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ స్థానిక దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య కొనసాగుతున్న వర్గ పోరు కారణంగా ఆలయ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు.రాజకీయ విభేదాలు పక్కనపెట్టి ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నా రు. పక్క నియోజకవర్గమైన భూపాలపల్లిలో ఉన్న కోటాంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చిన ఆఎమ్మెల్యేని చూసైనా నేర్చుకోవా లని సూచించారు.ప్రతి సంవత్సరం జాతర సమయం లో భక్తులు సమర్పించే హుండీ ఆదాయం,ఇతర వన రుల ద్వారా వచ్చే నిధులను పారదర్శకంగా వినియో గించాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం ఆ నిధుల వినియోగంపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధి



పనులు, గోపుర మరమ్మ త్తులు,ప్రాంగణ శుభ్రత, విద్యుత్,తాగునీటి సదుపాయాలు వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు.జాతర సమయంలో వేలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో తాగునీరు,తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ,పార్కింగ్ సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు సమృద్ధిగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే గతంలోఅధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభు త్వం, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించాయని ఆయన విమర్శించారు. హిందూ దేవాలయాలు భక్తుల విశ్వాసానికి ప్రతీకలని,వాటి పరిరక్షణ, అభివృద్ధి ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదాయం సమకూరుతున్నా వసతుల కల్పనకు ఒక్క రూపాయి ఉపయోగించడం లేదని,ఈ బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరగాలని,ఆలయాన్ని ప్రాంతీయ ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డిమాట్లాడుతూ దేవాదాయ శాఖ ద్వారా తక్షణం ప్రత్యేక నిధులు విడుదల చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, మండల ప్రధాన కార్యదర్శులు చల్ల రాజు,కందికొండ ప్రదీప్,మండల కార్యదర్శి అల్లం కేదారి, ములుగురి శ్రీనివాస్,సీనియర్ నాయకులు దేవుల నాయక్,మద్రి కుమార్,జల్లెల శివ,తాళ్లపెల్లి కుమార్, కోట అనీల్,కాందరి మురళి,కొంగర రాయరాకుల శ్రవణ్,ఐలోని నరేందర్, శరత్,కందుల రవి వర్మ తదితర నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.





## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి బాలికల జూనియర్ కళాశాలలో ఇంట ర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరు గుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థు లకు గాను ఎంతమంది హాజరయ్యారని డిఐఈవో ఎ. గోపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీత, డిపార్ట్మెంటల్ అధికారి రమేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు. కలెక్టర్ వెంట డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ కోటేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా వడ్డేపల్లిలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను డీఐఈవో గోపాల్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## మహిళల భద్రతకు కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యం

### నిర్భయ ఫండ్ కింద ఇన్‌క్లూజివ్ సిటీస్ పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లా ఎంపిక




మలుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్): డీపీఆర్ తయారీపై మార్గదర్శకాలుమహిళలకు సురక్షిత పట్టణ వాతావర ణమె లక్ష్యం బుధవారం మహిళల భద్రత, గౌరవం,




బారియర్ ఫ్రీ మొబిలిటీ అనే ప్రాజెక్టులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సిబ్బంది, రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి డైరెక్టర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు మరియు బాలికల భద్రతను బలోపేతం చేయడా నికి కేంద్ర ప్రభుత్వం నిరంతర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇన్క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గరల్స్ అనే ప్రత్యేక ప్రాజెక్టును నిర్భయ ఫండ్ క్రింద ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు ముఖ్యంగా టైర్ 2, టైర్ 3 పట్టణాల్లో అమలు చేయడానికి రూపొందించారని, దేశవ్యాప్తంగా పది నగరాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు, ఆ పది నగరాల్లో ఈ కార్యక్రమా నికి తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాను ఎంపిక చేసి న ట్లు వారు తెలియజేసారు. సమావేశంలో ప్రాజెక్టు అమలు విధానం, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అవసరమైన పత్రాలతో కూడిన డీపీఆర్ను వీలైనంత త్వరగా సమర్పించాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికలకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన, సమాన అవకాశాలు కలిగిన పట్టణ వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) శ్రీ సంపత్ రావు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఈ.పి. ప్రేమలత పాల్గొన్నారు.

# మహిళా శక్తి దేశాభివృద్ధికి పునాది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లా కేంద్రంలో ఘనంగా మహిళా సాధికారత ర్యాలీ

భూపాలపల్లి సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: మహిళా శక్తి దేశాభివృద్ధికి పునాదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియం లో బేటీ బచావో బేటీ పడావో, మిషన్ శక్తి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే






మాట్లాడుతూ మహిళల సాధికారత దేశాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. మహిళల భద్రత, స్వాభిమానంతో జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా క్రీడాకారులకు పతకాలు

### అభినందించిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్

ములుగు క్రైమ్, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ సూర్య): 4వ తెలంగాణ పోలీస్ క్రీడా పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు సైబరాబాద్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ క్రీడా పోటీల్లో ములుగు జిల్లా పోలీస్ సిబ్బంది విశిష్ట ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణం. ఈ క్రీడా పోటీల్లో ములుగు జిల్లా నుంచి పాల్గొన్న వారిలో ఇద్దరు పోలీస్ సిబ్బంది పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు పేరు ప్రతిష్ఠలు తీసుకు వచ్చారు. అమిత్ కుమార్ సింగ్ రెజ్లింగ్ కుస్తీ పోటీల్లో 63 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. మేకల నాగరాజు జూడో 81కేజీలా భాగంలో సిల్వర్ మెడల్ 82 కిలోల కుస్తీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది ఈ సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఇద్దరి పతక విజేతలను అభినందించారు. వారి కృషి, పట్టుదల మరియు క్రీడా స్ఫూర్తిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ సిబ్బంది విజేతలకు హృదయపూర్వక



అభినందనలు తెలియజేశారు.

# శ్రీ నేతాజీ పాఠశాలలో ఘనంగా ఆర్ట్, క్రాఫ్ట్ వేడుకలు

### ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

గణపురం రూరల్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బస్వరాజు పల్లి శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్ట్, క్రాఫ్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కేజీ



యూకేజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు స్వయంగా తయారుచేసిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎల్ కేజీ, యూకేజీ స్థాయి నుండి అన్ని అంశాల పట్ల అవగాహన కల్పించేందుకే క్రాఫ్ట్, ఆర్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని సాంబయ్య యాదవ్



అన్నారు. చిన్నారులు తయారుచేసిన వస్తువులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## చెల్పూర్ పాపయ్యపల్లెలో అనాథ యువతి వివాహానికి ప్రజాప్రతినిధుల సాయం



గణపురం రూరల్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ పాపయ్యపల్లెలో శీలం సంధ్య అనే అనాథ యువతి వివాహం బుధవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా చెల్పూర్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చెన్నూరి రమాదేవి, మధూకర్, దాసరి రవీందర్, మలహారావు, మాజీ చైర్మన్ కోలా రవీందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు అడుపు సారంగం, దాసరి సంపత్, చెంచు కొమురయ్య, నాయకులు దాసరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. వారు నూతన దంపతులకు వస్త్రాలు అందజేసి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

## చెల్పూర్ పాపయ్యపల్లెలో అనాథ యువతి వివాహానికి కేటిపిపి మహిళల సాయం



గణపురం రూరల్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ పాపయ్యపల్లెలో శీలం సంధ్య అనే అనాథ యువతి వివాహం సందర్భంగా కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కే టిపిపి ఆడబిడ్డలు బుధవారం అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు వివాహానికి అవస రమైన వంటసామగ్రి, దుప్పట్లు, చీర సారెలు, అలాగే కొంత నగదు రూపంలో సహాయం అందించి మేనమామలు అండగా నిలిచిన విధంగా సాయాన్ని అందజేశారు. అనంతరం నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. సహాయం అందించిన జెన్ కో ఆడపడుచులకు వధువు ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపింది. మహిళలు ఒకటిగా కలిసి ఇలాంటి సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వార్డును అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### కౌన్సిలర్ సౌదరపల్లి సంపత్ రాజ్



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి25,మెజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధి చాగల్లులోని 9వ వార్డు ఎస్సీ కాలనిలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అలాగే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు10 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ సౌదరపల్లి సంపత్ రాజ్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గెలిపించిన వార్డు ప్రజలకు ఎటువంటి సమస్యతలెత్తిన వాటిని పరిష్కరిస్తానని అన్నారు.వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి వారి ఋణం తీర్చుకుంటానని తెలిపారు.నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గ అభ్జివృద్ధికి కృషి చేస్తూ వార్డుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేకు అయన కృతజ్ఞతలు తెలియజేరశారు.

# మండలాన్ని సందర్శించిన కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

### కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన - కాటారం సబ్ కలెక్టర్

### పలు బిల్డింగ్ పనుల పురోగతిని పరిశీలన

పలిమెల ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం ను బుధవారం రోజున కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సందర్శించారు. మండలంలోని పంకెన కస్తూరిబా బాలికల పాఠశాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తనిఖీలలో భాగంగా సరుకుల రిజిస్టర్ను మరియు





సరుకులు నిలువ ఉంచిన గదిని పరిశీలించిన అనంతరం డైనింగ్ హాల్ కి వెళ్ళి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని తెలుపుతూ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం మండలంలో ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ మరియు పీహెచ్సీ బిల్డింగ్ పనుల పురోగతిని డి ఈ సాయిలు ను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి పవన్, ఏ ఈ సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కేజీబీవీ సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్ష

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని, పెండింగ్లో ఉన్న ప్రజావాణి వినతులపై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు గ్రీవెన్స్లో అందజేసిన ప్రతి ఫిర్యాదును అధికారులు అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని సూచించారు. ఫిర్యాదులకు అనుగుణంగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, అవసరమైతే నోటీసులు జారీ చేయాలని తెలిపారు. చట్టం నిర్దేశించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా, సమర్థవంతంగా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. అలాగే అనుమతు లులేని నిర్మాణాలు, నియమావళి ఉల్లంఘనలు వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నగర అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, నాణ్యత రెండూ సమన్వయంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నుస్రత్, రజిత, టీపీఎస్, టీపిబీఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





# భవితకు బంగారు బాట వేసేది గ్రంథాలయాలు

### జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 25మేజర్ న్యూస్): బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది గ్రంథాలయాలు అని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో అన్నారు.బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్ఞాన సంపదకు విజ్ఞాన కేంద్రాలుగా, భవితకు బంగారు బాట వేసే నిధి గ్రంథాలయాలు మాత్రమేనని,విజ్ఞాన భాండాగారాలుగా పేరొందిన గ్రంథాలయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చునని అన్నారు.కాబట్టి జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు వసూలు చేసిన గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టీ శ్రీలత, జిల్లా పౌర



సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, రెవిన్యూ ఆఫీసర్ రఘు,జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కేసముద్రం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఆకుల కిషోర్, డిపిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా భవనం మంజూరు అయ్యేలా కృషి చేస్తా

### ఎంపీడీవో గుమ్మడి కల్పన

దామెర సూర్య(మేజర్ న్యూస్) ఫిబ్రవరి 25, తక్కళ్లపాడ్ గ్రామంలో మహిళా సంఘం భవనం మంజూరు అయ్యేలా తమవంతు కృషి చేస్తానని ఎంపీడివో గుమ్మడి కల్పన అన్నారు.మహిళా భవనము మంజూరు కోసం తీర్మానం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.గ్రామ పంచాయతీ నుంచి తీర్మానం ఇవ్వలేదని మహిళల నుంచి ఆవేదన వ్యక్తం అవుతున్న సందర్భంగా గ్రామస్థులు బుధవారం స్థానిక ఎంపీడివో కార్యాలయంలో ఎంపీడివోని కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ కారణం చేత ఇవ్వడంలేదో ఐకేపి, ఏపీఎం,కార్యదర్శిని, సర్పంచ్ ని అడిగితెలుసుకొని తీర్మానం ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బింగిరాజేందర్, కొత్తపెల్లి నాగేందర్, మామిడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి అనేది నూరేళ్ల బంధం

### వధూవరులను ఆశీర్వదించిన యశస్విని ఝాన్సీ రెడ్డిలు



తొర్రూరుఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): పెళ్లి అనేది నూరేళ్ల బంధం అని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తొర్రురు పట్టణంలోని బీఆర్ గార్డెన్ లో నిర్వహించిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్ కుమార్తె సాద్విక-పవన్ కుమార్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి లు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లి అనేది ఒక పవిత్ర బంధం అని, దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,భద్రు నాయక్,నాయకులు ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.



# పదోతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం**





హనుమకొండ, ఫిబ్రవరి 25 ,మేజర్ న్యూస్ సూర్య: పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులను, ఎంఈవోలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై డీఈవో గిరిరాజ్ గౌడ్, ఏసీజీఈ భువనేశ్వరి, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకష్ణ, సుదర్శన్ రావు, రాంధన్ లు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవో లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు కేటాయించిన పాఠశాలలను నియామక ఉత్తర్వులు తీసుకున్న చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు సందర్శించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో ఏవైనా అదనపు వసతులు అవసరమైనట్లయితే డీఈవో కు వాటి వివరాలు అందజేయా లన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫర్నిచర్, తాగునీరు, టాయిలెట్స్ బాగుండేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, ఏయే సెంటర్లకు వెళ్తారనే వివరాలను అందజేయాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని డీఈవోకు సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెం టల్ అధికారులు, అధికారులు సమన్వయంతో వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కషి చేయాలని తెలిపారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కషి చేయాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కషితో జిల్లాలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 25మేజర్ న్యూస్): జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026-28 సంవత్సరాలకు కొత్త అక్రిడేషన్ ల జారీ కొరకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలో సభ్యత్వం పొందేందుకు జి ఓ 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరున ఒరిజినల్ లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి 26న మధ్యాహ్నం 2 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.బిగ్ తెలుగు డైలీ నుండి ఒక ప్రతినిధి,ఉర్దూ డైలీ నుండి ఒక ప్రతినిధి,మీడియం డైలీ నుండి ఒక ప్రతినిధి,స్మాల్ డైలీ నుండి ఒక ప్రతినిధి,ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఒక ప్రతినిధి,వీడియో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి,ఫోటో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి, ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయి ఉండాలనీ, ప్రభుత్వ నిబంధనలు, జీవో ప్రకారం మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని,మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలని అన్నారు. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్ లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి.26 మధ్యాహ్నం 2 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, మహబూబాబాద్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# చెత్త తరలింపు వాహనాలు సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**బాలసముద్రం లోని ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ**







హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: చెత్త తరలింపు వాహనాలు నిర్దేశిత సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. బుధవారం హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఆకస్మికం గా తనిఖీలు నిర్వహించి వాహన మరమత్తుల తీరు తో పాటు తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ కు చేరే స్వచ్ఛ ఆటో లు వాహనాలు తడి పొడి చెత్తను వేరు గా తీసుకు వస్తున్నాయా అని అడిగి తెలుసుకొని ఎన్ని వాహనాలు మరమ్మత్తులు చేపట్టుటకు షెడ్ లో ఉన్నాయన్న కమిషనర్ కాంపాక్టర్ ల స్థితిగతులను ఈ ఈ ను అడిగి తెలుసుకున్నారు. తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని ఆయా చెత్త సేకరణ వాహనాలు ఏ ప్రాంతాల్లో సేకరణ జరుపుతున్నాయని, ఏ సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుతున్నాయని, చెత్త తరలింపు ట్రాక్టర్లు జే సి బి ల తో పాటు వివిధ శానిటేషన్ వాహనాల కదలికల గురించి ఏం హెచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,ఈ ఈ లు మాధవి లత, మహేందర్ ,డి ఈ రాజ్ కుమార్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం



ములుగు క్రైమ్, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు రెండు కొత్త పథకాలను ప్రారంబించడానికి గత క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ ములుగు జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అందరికి, పెన్షనర్లకు ప్రమాద బీమా పథకం అమలు చేయడానికి నిర్ణయించిందని, ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించకుండా ఈ పథకాన్ని అమలు చేస్తుంది అని ఒకవేళ ఎవరైనా ఉద్యోగి ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ.1.2 కోట్లు ప్రమాద బీమా పరిహారం అందుతుంది అని, సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అని అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా బ్యాంకర్ల ద్వారా బీమా అమలు చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయించిందని వారు పేర్కొన్నారు.క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ విషయానికి వస్తే దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూస్తున్న మరో కోరికను రాష్ట్ర కేబినెట్ నెరవేర్చిందని ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ఇ హెచ్ ఎస్ ) అమలు చేయాలని నిర్ణయం తీసుకుందని ఈ విధానం లో 3 లక్షల 56 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుందని ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 652 ఎంప్యానెల్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఈ పథకం వర్తిస్తుంది. దీనిపై మొత్తం 1998 వైద్య చికిత్సలు అందిస్తారని ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ ఎంప్లాయీ కార్డ్ అందిస్తారని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని కేబినెట్ నిర్ణయించిందని ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం తమ వాటాగా చెల్లిస్తారు. అంతే సమాన వాటాను ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుందని ఏడాదికి ఉద్యోగులు రూ. 528 కోట్లు తమ వాటాగా చెల్లిస్తే.. ప్రభుత్వం కూడా రూ. 528 కోట్లు వాటా చెల్లిస్తుంది. మొత్తం రూ.1056 కోట్ల తో క్యాష్ లెస్ ఎంప్లాయి హెల్త్ స్కీమ్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం. కుటుంబ భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మేము భావిస్తున్నాము అని వారు తెలియజేసారు.ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో భరోసా, నమ్మకం కల్పిస్తుందనడానికి ఈ పథకాలు నిదర్శనమని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ మడుగూరి నాగేశ్వరరావు ,ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, సీపీఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు రేగ నరేంద్ర కుమార్, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవయ్య, మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, మంగపేట మండల విద్యాశాఖ అధికారి ములుగు పి మేనక, వాజీడు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారి కొయ్యాడ మల్లయ్య, ఏ హెచ్ ఎస్ రాయిని గూడెం పీజీహెచ్ఎం హీరూ లాల్, టి పి టి ఎఫ్ ములుగు మండల ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, పి.సాంబయ్య, పుల్సే సమ్మయ్య వివిధ సంఘాల సభ్యులు ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కేయూలో విధాత సినిమా పోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య: సామాజిక స్ఫూర్తినిచ్చే చిత్రాలను ప్రజలు అక్కున చేర్చుకొని ఆదరించాలని కాకతీయ విశ్వవి ద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య బానోత్ సురేష్ లాల్ అన్నారు. బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగం ప్రాంగణంలో విధాత సినిమా పోస్టర్ ను తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తో కలిసి సురేష్ లాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్రాన్ని నిర్మించాలనే ఆలోచనతో ఆయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన సినిమానే విధాత అని, ఈ చిత్రాన్ని ప్రజలు,యువత అందరించి విజయవంతం చేయాలని కోరారు .సమాజంలో అన్యాయాలను ఎదిరిస్తూ బలహీన వర్గాల పక్షాన నిలబడే ఒక యోధుడి కథాంశంతో ఈ చిత్రాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని, సామాజిక స్ఫూర్తినిచ్చే సినిమా విధాత అని, మార్చి మాసంలో విడుదలయ్యే విధాత చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చిన్న సినిమాలకు సహకారం అందించి వారికి వెన్ను దన్నుగా నిలువాలని కోరారు. విధాత చిత్రం విజయవంతానికి మీడియా మిత్రులు కూడా సహకరించాలన్నారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్యులు,బిఆర్ఎస్ విద్యార్థి జెఏసి నాయకులు, అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ బొల్లికొండ వీరేందర్,డాక్టర్ సుద్దాల విద్యాసాగర్ ,రచయిత వేముల తిరుపతిరెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద యువతికి అండగా చెల్పూర్ గ్రామస్థులు

# వివాహ వేడుకకు ఆర్థిక సాయం

గణపురం రూరల్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్లో నిరుపేద అనాథ యువతి వివాహానికి గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ దాతలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాపయ్యపల్లెకు చెందిన నిరుపేద అనాథ యువతి శీలం సంధ్య వివాహం రాకేష్తో ఘనంగా జరిగింది. వివాహ కార్యక్రమానికి చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ యువత హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కుల, మతాలకు అతీతంగా చెల్పూర్ గ్రామం ఎల్లప్పుడు ముందుంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. వధూవ రులకు ఆశీర్వాదాలతో పాటు ఆడపడుచు కట్నం కింద సర్పంచ్ కావటి రజిత రవీందర్ 50 కిలోల బియ్యం రూ.2,000 నగదు అందజేశారు.ఈ సందర్భంగా ఇతర దాతలు అందజేసిన విరాళాలు ఉపసర్పంచ్ పొనగంటి మలహాలరావు రూ.1,00014వ వార్డ్ సభ్యురాలు రూపిరెడ్డి సులోచన రాజిరెడ్డి రూ.1,0009వ వార్డ్ సభ్యుడు తీగల శ్రీకాంత్ రూ.1,0007వ వార్డ్ సభ్యురాలు ముగులోజు లావణ్య రవీందర్ రూ.1,0001వ వార్డ్ సభ్యుడు గండ్రోత్ రవీందర్ రూ.500సూరినేని సంపత్ రావురూ.1,000పిన్నింటి తిరుపతి రావు రూ.1,000ఓనపాకాల రాజేంద్ర ప్రసాద్ (వీఆర్) రూ.1,000గిద్దమర్రి సుధాకర్ రూ.500ఆవుల మొండి రూ.500పళ్లపాటి స్వామిరావు రూ.500నేరేళ్ల శ్రీనివాస్ రూ.500నేరేళ్ల ఓదెలు చిన్ని రూ.500దుప్పటి ప్రవీణ్ (అడ్వకేట్) రూ.500 సముద్రాల జంపయ్య రూ.500 బేరెల్లి నరేష్ రూ.500 దారకొండ శంకర్ (కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు) రూ.500 మొత్తం రూ.14,000 నగదు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారకొండ నాగరాజు, పొనగంటి సతీష్, పెరుక మనోహర్, పొనగంటి స్వామి, దుప్పటి కృష్ణ, సుధాకర్ (ఆర్ఎంపీ), చెంచు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు కలిసి నిరుపేద అనాథ యువతి వివాహానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## 15 మంది విద్యార్థుల గైర్హాజర్



చిట్యాల, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్స రం పరీక్షలు బుధ వారం నుంచి ప్రారంభమైనాయి. ఇంటర్ పరీక్షలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 386 మంది విద్యార్థులు గాను 372 మంది విద్యార్థులు పరీక్ష రాశారని 8 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని కళాశాల పరీక్షల విభాగం సూపరిండెండెంట్ తోట సురేష్ తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో 328 మంది విద్యార్థులకు గాను 321 మంది విద్యా ర్థులు పరీక్షకు హాజరైనట్లు ఏడుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ తెలిపారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మహాదేవపూర్ విద్యార్థుల హవా



మహాదేవపూర్ ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య:ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) ఫలితాల్లో మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు హవా కొనసాగించారు. నేషనల్ స్థాయిలో జరిగే ఈ స్కాలర్షిప్ పరీక్షలలో బాలికల పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. 8వ తరగతి విద్యార్థులు వెలగందుల తన్మయి, జాబియా బేగం, బిల్లా అంజలి, మాడిగ అక్షిత, మాడిగ స్నిగ్ధ, కాపర బోయిన మనస్విని, పెద్దపల్లి శివాని, స్లోహిత్ లు నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ కు ఎంపిక కావటం విశేషం. జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయుడు మడక మధు తో పాటు ఇతర సబ్జెక్టులలో తీర్చిదిద్ది ప్రతిభావంతులుగా తయారు చేస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులను ఎంఈఓ పురుషోత్తం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు. జాతీయస్థాయిలో జరిగే ఈ ఉపకార వేతన పరీక్షలలో మహాదేవపూర్ బాలికల పాఠశాల విద్యార్థులు ఎంపిక కావటం గమనార్హం. విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయుడుమడక మధు కు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుదప్రియ, ప్రసూన, రజిత, అజ్మత్ పాషా, ఆంజనేయులు, సమ్మయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## గాలివాన బీభత్సం మొక్కజొన్న మిర్చి రైతన్నకు అపార నష్టం

**గాలి వానతో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి**

**కోబల్ తండా సర్పంచ్ బోడ కవిత భాస్కర్**



గూడూరు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య ): గూడూరు మండలంలో బుధవారం రోజున కురిసిన గాలివాన బీభత్సానికి మండలంలోని కోబల్ తండ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 150 ఎకరాల మొక్కజొన్న 50 ఎకరాల మిర్చి పంట నష్టపోయినట్టు గ్రామ సర్పంచ్ బోడ కవిత భాస్కర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం కష్టపడి లక్షల రూపాయలు అప్పులుగా తెచ్చి పెట్టుబడి పెట్టి పండించిన పంటలు చేతికందే సమయానికి భారీ గాలివానతో నష్టపోవడం వల్ల రైతుల బ్రతుకులు భారంగా మారతాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గాలి వానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బోడ కవిత భాస్కర్ డిమాండ్ చేశారు.



## బొల్లె వెంకట చలమయ్య జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**రక్తదానం ప్రాణదానంతో సమానం**

**ములుగు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాబి**

**గర్భిణులు, తలసేమియా బాధితుల కోసమే రక్తదాన శిబిరం**

**ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల మురళి**







వెంకటాపురం, నూగూరు. ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న వారికి ఇచ్చే రక్తం మరొకరికి పునర్జన్మను ఇస్తుందని, రక్తదానం ప్రాణ దానంతో సమానమని ములుగు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరి పట్టాబి అన్నారు. బుధవారం వెంకటాపురం గ్రామంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బొల్లె వెంకట చలమయ్య జ్ఞాపకార్థం, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చేయూత స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టాబి మాట్లాడుతూ. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆరోగ్యవంతుడైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయంలో ఉన్న వారిని కాపాడవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి, వారిని అభినందించారు.

### గర్భిణులు, తలసేమియా బాధితుల కోసమే రక్తదాన శిబిరం

మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మాట్లాడుతూ.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల అవసరాల నిమిత్తం ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 33 యూనిట్ల రక్తాన్ని సేకరించామని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్ రక్తదాన శిబిరం నిర్వాహకులు బొల్లె సుదీర్, భాను, దాసు, సౌమిత్, బట్టి విజయ సూర్య, తాటి శ్రావణ్, కూసం సాంబం, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు ఆదినారాయణ, పార్థు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ డైరెక్టర్ కిష్టయ్యకు సన్మానం



చిట్యాల, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన దొడ్డి కిష్టయ్య రేగొండ మండలం కోటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి కమిటీ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఆయనకి అంబేద్కర్ యువజన సంఘం, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ ల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. బుధవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో కిష్టయ్య, కిరణ్ లకు సన్మానం చేసిన అనంతరం మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం లో దొడ్డి కిష్టయ్య గత 35 సంవత్సరాలుగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పని చేసినందుకు ఆయన సేవలను గుర్తించి కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ గా నియామకం అయినందుకు కిష్టయ్యను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న గురుకుంట్ల కిరణ్ అంబేద్కర్ ఆశాయాలతో పాటు మహనీయుల భావజాలాన్ని గ్రామాల్లోకి తీసుకెళుతూ వారిని చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గ నైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, నాయకులు పుల్ల ప్రతాప్, పుల్ల సతీష్ కుమార్, గురుకుంట్ల కిరణ్, మాసు రమేష్, గుర్రపు నర్సయ్య, ఎల్లారెడ్డిపల్లె మాజీ సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని13వ వార్డులో సింగపురం మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగాబుధవారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారాయణ బాధిత కుటుంబానికిపరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు సింగపురం రమేష్ కుమార్, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య, సింగపురం రాజయ్య, మాతంగి అశోక్, మాతంగి కుమార్, మాతంగి వెంకటయ్య, సింగపురం ప్రశాంత్, మారపాక శేఖర్, సింగపురం నున్ను, నీరటి రవి, నీరటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ అప్పయ్యపల్లిలో గ్రామసభ

గణపురం రూరల్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నిహారిక హాజరయ్యారు.సభ ప్రారంభంలో సర్పంచ్ గ్రామంలో ఉన్న సమస్యలను వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై చర్చించి కొన్ని అంశాలపై తీర్మానాలు ఆమోదించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చి అప్పయ్యపల్లిని ఉత్తమ, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధి పార్టీలకు అతీతంగా జరగాలని, ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సూచనలు, సలహాలు అందించాలని వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ సభకు విచ్చేసిన



అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనిపర్తి వినయ్ కుమార్, కార్యదర్శి చంద్రగిరి రాకేష్, వార్డు సభ్యులు ఒంటేరు రమ్య, ఎలుకపెల్లి సంధ్య, కొప్పుల దేవేందర్, పిల్లి సప్న, బుర్రి నరేష్, అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## వారణాసిలో కాశీ విశ్వనాథ ఆలయాన్ని దర్శించుకున్న సర్పంచ్



ఏటూరునాగారం. ఫిబ్రవరి 25.మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర క్షేత్రం వారణాసి లోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయం స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. అని ఏటూరునాగారం సర్పంచ్ కాకు లమర్రి శ్రీలత బి అర్. ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహారావు అన్నారు.దేశానికి, రాష్ట్రానికి శాంతి, అభివృద్ధి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేసామన్నారు.గంగా మాత కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నామని సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని సంకల్పించామని ఈ పవిత్ర యాత్ర మనలో ఆత్మబలాన్ని పెంచి, ప్రజల పట్ల మరింత బాధ్యతను గుర్తు చేసింది. ములుగు జిల్లా ప్రజల ఆశీస్సులతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేస్తామనిఅన్నారు ఈ కార్యక్రమం లో కాకులమర్రి శ్రీలత,లక్ష్మీ నరసింహారావు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య:టెన్త్ ,ఇంటర్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) మండల శాఖ అధ్యక్షులు అంచూరి సురేష్ సూచించారు.మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాదరణ అనాధాశ్రమంలోని పదవ,ఇంటర్ విద్యార్థులకు బుధవారం రోజున అవోపా మండల శాఖ పరీక్షల మెటీరియల్ ను అందచేసింది.ఈ సంద ర్భంగా అవోపా అధ్యక్షులు అంచూరి సురేష్ మాట్లాడుచూ అవోపా మండలశాఖ గత పదిహేను సంవత్సరాలుగా మండలంలో పలు సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా క్రమశిక్షణతో కృషిచేస్తే ఆ లక్ష్యాలను సులువుగా సాధించుకోగలుగుతారని వివరించారు.అనంతరం విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ ను అందించారు.ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులుబెలిదె పూర్ణచందర్ ,అంచూరి యుగందర్ ,దాంశెట్టి సోమన్న, గంధ సోమన్న, బజ్జూరి సుధీర్ ,బోనగిరి శ్రవణ్ కుమార్ , బజ్జూరి సంతోష్ కుమార్ , బోనగిరి నాగరాజు,బెలిదె అక్షిత్ ,ప్రజాదరణ ఆశ్రమ ఇంచార్జ్ పూజ తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి25,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒకరోజు పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తమదైనశైలిలో పాఠాలు బోధించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. సురేందర్ రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు చక్కగా ఉపాధ్యాయుల మాదిరిగా తయారై తరగతి గదులలో చక్కటి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులు వాటిని శ్రద్ధగా విన్నారు. నేటి విద్యార్థి ఉపాధ్యాయుల బోధనను ఉపాధ్యాయులు పరిశీలించడం జరిగింది. ఒకరోజు ఉపాధ్యాయులు గా వ్యవహరించడం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క బాధ్యతలు తెలియడం కోసం భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా రావడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పాఠశాల స్థాయి నుండి విద్యార్థినిలు మంచి విజయంతో మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని తమ జీవితాలను అద్భుతంగా మలుచుకోవాలన్నారు. సమాజంలోని ఉత్తమ పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని తెలిపారు. ఇలాంటి వృత్తిని ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు జీవితంలోని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంగా కె.చందన,ఏటిడిఓగా భూమిక, డీటిడిఓగాస్వప్న, ఏసిఎంఓగా నందిని, కలెక్టర్ గా హద్విత, ప్రాజెక్ట్ ఆఫీసర్ గా ఐశ్వర్య,ఆర్డిఓగాఏ.కీర్తన, డీఈఓగాఎం.స్వాతి,ఎస్ఓగా రాధిక,ఎంఈఓగా బి. హారిక,హెచ్ డబ్ల్యూఓగా జె.రజిత, ఉపాధ్యాయనీలు గా రమాబాయ్, అంకిత,అంజలి వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వాసు, పార్వతిబాయి, బి.దశరథ్, సుమలత, బి.చంద్రం,శ్రీమతి, పద్మ,మాన్య, మల్లు, వీరన్న, సుజాత, కల్పన, సునీత, అనిత, పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



జఫర్ ఘడ్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 1996 97 సంవత్సరం 10వ తరగతి చదివిన వర్ధన్నపేట మండలం కొత్తూరు గ్రామానికి మంద కుమారస్వామి ఇటీవల అనారోగ్యం తోమరణించడంతో తనతో పాటు చదువుకున్న పదవ తరగతి స్నేహితులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కుమారస్వామి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆసరాగా 16500 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో పట్టపూరి విజయ్, పట్టూరి కృష్ణ మూర్తి, సముద్రాల. సత్య నారాయణ, అలువాల రాజీ రెడ్డి, కట్ట సురేందర్, వెంకన్న, మాచర్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి



ములుగు క్రైమ్, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ సూర్య ): మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో చీఫ్ సూపర్డెంట్,డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లకు జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి అధ్యక్షతన ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చీఫ్ సూపర్డెంట్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు సంయుక్తంగా బాధ్యత వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలను ముందస్తుగా సందర్శించి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ పదవ తరగతి పరీక్షలకు మొదటిసారిగా క్లాక్ రూమ్ నిర్వహణ ప్రవేశపెట్టినందున విద్యార్థుల వస్తువులు బ్యాగులు ఏమైనా ఉన్నట్లయితే క్లాక్ రూమ్ వద్ద భద్రపరచుటకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

**నిబంధనలను అనుసరించి పరీక్షలు నిర్వహించాలి.**

**ఏ సి జి ఇ కన్నం వినోద్ కుమార్**

పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. పరీక్షల సమయంలో నిబంధనల మేరకు విద్యార్థులకు ఎటువంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షా కేంద్రం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం మెడికల్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉంటారని, ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు పరీక్షా సమయానికి గంట ముందు అనంతరం బస్సులు అందుబాటులో ఉండేట్లుగా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.



# షేఫ్టీ ప్రికాషన్స్ పాటించాలి

### డిఈ. సేఫ్టీ ఆఫీసర్ రాజు

ఏటూరునాగారం. ఫిబ్రవరి 25.మేజర్ న్యూస్ సూర్య: 33/11.కే వి ఏటూరునాగారం ఎస్ ఎస్ నందు డి ఈ టెక్ మరియు సేఫ్టీ ఆఫీసర్ ములుగు సర్కిల్ కె. రాజు , డి ఈ.ఆపరేషన్ ఏటూరునాగారం జే. పురుషోత్తం తో ఏటూరునాగారం సెక్షన్ స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, అందరూ తప్పనిసరిగా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, లైన్స్ లో పని చేసినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ , ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వాడి ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ అందించాలని పెప్ టాక్ ద్వారా సూచించారు. అదే విధంగా టెస్టర్ తప్పనిసరిగా వాడాలి అని అన్నారు. పిఎం జుగా ద్వారా ఎస్. టి. సామాజిక వర్గానికి అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మరియు ఈ నెల 100 పర్సెంట్ కలెక్షన్ కోసం కృషిచేయాలి అని తెలిపారు. విద్యుత్ కార్మికులు విద్యుత్ సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వామి లైన్ ఇన్స్పెక్టర్ కొండ సమ్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్



చిట్యాల, ఫిబ్రవరి 25: మేజర్ న్యూస్: విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకొని తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ అన్నారు. శ్రీహరికోట లోని భారత అంతరిక్ష పరిశోధన రాకెట్ ప్రయోగ కేంద్రం (ఇస్రో) ఆహ్వానం మేరకు బుధవారం మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వెళ్లే బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డిఈవో రాజేందర్ మాట్లాడుతూ రాకెట్ తయారీ విధానం ఇస్రో శాస్త్ర వేత్తలతో నేరుగా చర్చలు జరిపి శాస్త్ర సాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పింగిలి విజయపాల్ రెడ్డి, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సామల రమేష్, ప్రధానోపాధ్యాయులు కృష్ణ, సర్పంచ్ ఎలగొండ సంధ్య తిరుపతి, ఉపాధ్యాయులు రాధికారాణి, మమత, రంజిత్ కుమార్, స్వరూప, రూప శ్రీ, రవీందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహావేడుకల్లో పాల్గొన్న మాజీ ఫాక్స్ చైర్మెన్



మహాదేవపూర్. ఫిబ్రవరి 25.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం లోని పలు వివాహా వేడుకలకు మండల మాజీ జడ్పీటీసీ ఫాక్స్ చేర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, కుదురుపల్లి సర్పంచ్ సమ్మిరెడ్డి లు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. బెగులూరు లోని చల్ల లావణ్య – సమ్మిరెడ్డిల కూతురు అనుష రెడ్డి – మధుసూదన్ రెడ్డి, అన్నారం గ్రామానికి చెందిన సూరం ఉమాదేవి– సమ్మిరెడ్డి కుమారుడు పవన్ కళ్యాణ్ – భవానీ, కుదురుపల్లి గ్రామంలో దుర్గం రాజేశ్వరి రమేష్ కుమారుడు కోటేశ్వర స్వామి – స్వాతిల వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా సోమయ్య ఎన్నిక



## - గార్లలో ఘనంగా సన్మానం

గార్ల, 25 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో మహబూబబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో వైస్ చైర్మన్ గా సిపిఎం పార్టీ కి చెందిన సూర్ణపు సోమయ్య ఎన్నికయ్యారు. మంగళవారం రాత్రి స్థానిక ఐతపు మంగపతిరావు కార్యాలయంలో సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ..రెండో దఫా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం దం అభినందనీయమన్నారు. మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శెట్టి వెంకన్న, మండా రాజన్న, బయ్యారం మండల కార్యదర్శి నంబూరు మధు, గడిపాటీ రాజారావు, అంబటి వీరస్వామి, టీ రమ, డి కైబాబు, ఎస్ కె మౌలానా, జి. వీరభద్రం, బుజ్జి, కె సుజాత, టీ నాగేశ్వరావు, నాగమణి, గార్ల వార్డు సభ్యులు పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పసి బిడ్డను హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా కఠినంగా శిక్షించాలి

## - కందునూరి శ్రీనివాస్ డిమాండ్
## - కుమ్మెర ఘటనకు వ్యతిరేకంగా గార్లలో సిపిఎం రాస్తారోకో



గార్ల, 25 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అత్యంత దారుణంగా జరిగిన ఘటనలో అగ్రకులాలకు చెందిన వారు రజక కుటుంబం దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకోని రెండు నెలల పసి పాపను తన్ని, తొక్కి కిరతకంగా చంపేశారని, అట్టి వారు ఎంతటి వారైనా..ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనకు వ్యతిరేకంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టాలని, సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కుల అహంకారంతో పసి బిడ్డను హత్య చేసిన సర్పంచ్ తో పాటు నిందితులందరి పై కేసు నమోదు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా విచారణ జరిపి, హంతకులను కఠినంగా శిక్షించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బాదితులకు పాలక ప్రభుత్వం అన్ని రకాలుగా న్యాయం చేసి, ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఇమ్మడి గోవింద్, జి వీరభద్రం, ఎస్ కె బాజీ, వార్డు సభ్యులు సాయి, పూర్ణ చందర్, కార్యకర్తలు కోటయ్య, ఆర్ సాయిరాం, రమేష్, రాంబాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## - ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 25మేజర్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేర్చి,పేదల మొహంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం పట్టణ,ఈదులపూసపల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు చిర్ర జయమ్మ నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే డా మురళీ నాయక్ హాజరైయ్యారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్,వైస్ చైర్మన్ సోమయ్య, వార్డు కౌన్సిలర్లు దూపటి స్పందన వినయ్, పద్మం ధనలక్ష్మి ప్రవీణ్ కుమార్, శివకుమార్, బానోతు పార్వతి భాస్కర్, రాజు, లావణ్య చరణ్, చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్, సరిత, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని ఆధునీకరిస్తాం

## - నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ





లింగాలఘణపూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనాన్ని త్వరితగతిన పునరుద్ధరించి, అన్ని హంగులతో ఆధునీకరిస్తామని సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక గ్రంథాలయ భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే సమాచారం మరియు జ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. అందుకే గ్రంథాలయాన్ని కేవలం పాత పుస్తకాలకే పరిమితం చేయకుండా, పోటీ పరీక్షలకు (జశీఎజూవ్‌ఱజవ జుఇఖఎం) సిద్ధమయ్యే అభ్యర్థులకు మరియు ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డిజిటల్ వసతులు, తాజా పోటీ పరీక్షల మెటీరియల్ మరియు ప్రశాంతమైన రీడింగ్ రూమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజ, వార్డు సభ్యులు గొరిగే సందీప్, నల్ల అజయ్, నల్ల విల్సన్, వంగ సతీష్, తాంద్ర భరత్,అలాగే నాయకులు కుర్రేముల రమేష్ గౌడ్, చిట్ల తిరుమల రెడ్డి, శివరాత్రి ఎల్లయ్య, మారబోయిన ఉప్పలయ్య, కొమ్మరాజుల నరసింహ, గొరిగే మధు, కడకంచి ఆంజనేయులు, జాస్లీన్ తదితరులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలను అందజేశారు.

# మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలి

## - కుల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్పర్సన్‌కు వినతి



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 25మేజర్ న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 36వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కుల ప్రజాసంఘాల నాయకులు కోరారు.బుధవారం మున్సిపల్ ఛైర్పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్, వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య, కమీషనర్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలోని 104 కాలనీలలో పదిరోజులుగా టీపీజేఏసీ,జేఏసీ, మాలమహానాడు, ఎంఆర్పిఎస్,పివైఎల్ తదితర ప్రజా సంఘాల ఆద్వర్యంలో సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించామని, ప్రధానంగా శివారు కాలనీలు,విలీన గ్రామల సమస్యలు పట్టణంలో ఎదురవుతున్న పలు సమస్యలను ప్రజలనుండి సేకరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్ ల నిర్మాణం, నీటి ఎద్దడి, వీది లైట్లు, పారిశుధ్య నిర్వహణ, స్మశాన వాటికల నిర్మాణం, గ్రీన్ పార్కుల అభివృద్ధి, పాతబజారులో గ్రంధాలయం, కూరగాయల మార్కెట్ ఏర్పాటు, గాంధీపార్క్ లోని కూరగాయల మార్కెట్ ను నూతంగా నిర్మించిన ఇంటిగ్రే టెడ్ మార్కెట్ లో కి తరలించుట, ఆఫీసర్స్ క్లబ్ స్థలాన్ని స్వాధీన పరుచుకొని అభివృద్ధి పరుచుట,అండర్ డ్రైనేజీల నిర్మాణం, రింగ్ రోడ్డు నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ కొరకు అదనపు సిబ్బందిని నియమించుట సమస్యలను ఆయా కాలనీల ప్రజల నుండి తెలుసుకుని ఒక నీవేధిక తయారు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాసులు,డాక్టర్ డోలి సత్యనారాయణ, గుగ్గిళ్ల పీరయ్య,పిల్లి సుధాకర్,సోమ విష్ణువర్ధన్, గుజ్జు దేవేందర్, బుర్ర గోవర్ధన్,షేక్ జానీ,హలవత్ లింగ్యా, పాపయ్య, పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

## - ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్






మరిపెడ,ఫిబ్రవరి 25,మేజర్ న్యూస్(సూర్య):ప్రతి ఒక్కరు సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల (బాలుర) మరిపెడ ఆధ్వర్యంలో ఆనేపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరవ రోజున భాగంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. సమాజంలో రక్త కొరత సమస్యను తగ్గించడం, యువతలో సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ రక్తదానం ఒక మహత్తర మానవతా సేవ అని పేర్కొన్నారు.రక్తానికి ప్రత్యామ్నాయం లేదని,ఒక్క రక్తదానం ద్వారా మూడు ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ఆరోగ్యవంతులైన ప్రతి యువకుడు,యువతి జీవితంలో కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమారాణి అధ్యక్షత వహిస్తూ అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను అలవరుచుకోవాలని, రక్తదానం వంటి కార్యక్రమాలు మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రచేతన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం క్రమబద్ధంగా నిర్వహించబడింది.ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థులు గ్రామీణ సమస్యలను అవగాహన చేసుకుని సమాజాభివృద్ధికి సేవలందిస్తున్నారని తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ శాంతి,అధ్యాపకులు స్వప్నకుమారి,లక్ష్మీ ప్రసన్న, శ్రీనివాస్,యాకుబ్, రత్నమాల,మహేశ్వరి, దీపిక,సర్పంచ్ వసుమతి యాకన్న,సెక్రటరీ గుగులోత్ రామోజీ,వైద్య అధికారులు డా.హితేష్,నర్సింగ్ సిబ్బంది కిరణ్,అరుణ, మల్లికాంబ,నౌసిన్, నాగమణి,వార్డు సభ్యులు మరియు హెడ్ మాస్టర్ నిజాం పాషా,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలకై అంగన్వాడీలు వారధులుగా పనిచేయండి

## - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. నాగేశ్వరరావు

మహబూబాబాద్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అందుతున్న ఉచిత న్యాయ సేవలను గ్రామస్థాయికి చేర్చేందుకు అంగన్వాడీలు వారధులుగా పనిచేయాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. నాగేశ్వరరావు సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) కార్యాలయంలో సీడీపీఓ శిరీష్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల అంగన్వాడీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు చేరువగా ఉండే అంగన్వాడీలు చట్టాలపై కనీస అవగాహన పెంపొందించుకుంటే బాధితులకు సరైన మార్గదర్శనం చేయగలరని తెలిపారు.చట్టాలపై అవగాహనతో వ్యక్తులు తమ హక్కులను రక్షించుకోవడంతో పాటు అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం పొందుతారని చెప్పారు. రాజ్యాంగం పట్ల గౌరవం, చట్టాల పాటింపు ద్వారా న్యాయసమ్మత సమాజ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు.సీనియర్ న్యాయవాది వై. చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ కోర్టుల చుట్టూ తిరగకుండా 'మధ్యవర్తిత్వం' ద్వారా వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకునే విధానంపై వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ ఉచిత న్యాయ సేవల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# సేవాలాల్ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలి

## - కమిటీ సభ్యులు, సర్పంచ్ రాంసింగ్ నాయక్ పిలుపు



గార్ల, 25 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ముగింపు జయంతి ఉత్సవాలను జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సేవాలాల్ కమిటీ సభ్యులు, పెద్ద కిష్టాపురం సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 22న, (ఆదివారం) బద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో "సంత్ సేవాలాల్ కమిటీ" ఏర్పాటు చేశారని, తనను కమిటీ సభ్యులుగా ఎన్నిక చేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 28న, (శనివారం) ఇల్లందులోని సింగరేణి గ్రౌండ్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరుప తల పెట్టిన సేవాలాల్ జయంతి ముగింపు ఉత్సవల్లో ముఖ్య అతిధులుగా ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు కుల మతాలకతీతంగా పెద్ద ఎత్తున తరలి రానున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని, నలుమూలల నుంచి భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని రాంసింగ్ కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం

## - 129 మందికి 120 మంది హాజరు

## - తొమ్మిది మంది గైరాజరు



గార్ల, 25 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సీ సీ కెమెరాల నడుమ బుధవారం తొలి రోజు ప్రశాంతం జారిగాయి. మొత్తం 129 కి గాను 120 మంది హాజరు కాగా తొమ్మిది మంది విద్యార్థులు గైరాజరైనట్లు చీఫ్ సూపరిండిండెంట్ అడపాల ప్రసాదరావు తెలిపారు. పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు చల్లని తాగు నీరు, సిట్టింగ్ తదితర సకల సౌకర్యాలు సమాకూర్చినట్లు ఆయన తెలిపారు.గార్ల సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సాయి కుమార్ ఆధ్వర్యంలో పరిక్షా కేంద్రం వద్ద తమ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. దీంతో ఎలాంటి అవాంఛనియా సంఘటలు చోటు చేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా జారిగాయి.

# తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటాం

## - రైతు రుణవిమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు



ఆత్మకూరు ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రోజున ఆత్మకూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రేవూరి జనార్దన్ రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి కి ఈ మధ్యలో యాక్సిడెంట్ అయినందున ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పమర్శించినారు. అలాగే గూడేప్పాడు గ్రామానికి చెందిన బింగి అనిత బుధవారం ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా తెలంగాణ ఉద్యమకారుడు రైతు విమోచన సమితి రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు( నవత వెంకన్న ) పరామర్శించినారు. డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి నాణ్యమైన చికిత్స అందించాలని కోరినారు. ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎండి బాబు మియా( చిరు), మండల ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజయ్య, బింగి వేణు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- కాంగ్రెస్ మండల నాయకుడు దుండి వెంకటేశ్వర్లు





దంతాలపల్లి, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య):గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ నాయకుడు దుండి వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం నిదానపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రు.5 లక్షల వ్యయంతో సిఆర్ఆర్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను డోర్నకకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులను చేసి ప్రజలకు మెరుగైన వసతులను కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో 7 వ వార్డు సభ్యులు యాసాని శిరీష,3వ వార్డు సభ్యులు దుండి శ్రీను,వార్డు సభ్యులు మల్లెపాక సరిత,యాసాని జంపయ్య,దుండి కృష్ణ,మల్లెపాక మధుకర్,వీరబోయిన మధు,దుండి గౌతమి,దుండి తిరుపతయ్య,కుల పెద్దమనిషి మల్లెపాక మల్లయ్య,పెండ్యాల సత్తయ్య,తప్పట్ల లచ్చయ్య,తప్పట్ల వెంకన్న,యాసాని ఉప్పలయ్య, మల్లెపాక నాగమణి, యాసాని పరుశురాములు, మల్లెపాక సోమయ్య లింగమ్మ పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది

- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ధ్యేయం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- ఆత్మకూరు మండలం పెద్దాపురం, గూడెప్పాడ్, మల్కపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం, గుడెప్పాడు , మల్కపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతా క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతా క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, సర్పంచులు పెద్దాపురం ఎల్కటి రవి, అక్కంపేట ముద్దం సాంబయ్య ,మల్కపేట బుస పద్మ ,గూడెపాడు పరికి రమేష్ బాబు ,ఉపసర్పంచ్లు బుస్స శివ కుమార్ ,వార్డు సభ్యులు ఎల్కటి రవి ,బిక్షపతి ,రఘుపతి, కాంగ్రెస్ నాయకులు కక్కెర్ల రాజు, మోరే పూర్ణచందర్ ,ఎండి బాబు మియా చిరు ,పరికి బిక్షపతి, రమేషు ,రాజు ,రవి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సిరిపురం సర్పంచ్ సోదరుని వివాహం

- హాజరై ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) : మండల పరిధిలోని సిరిపురం గ్రామ సర్పంచ్ చీటకోరు సంపత్ సోదరుని వివాహ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను కలిసి, వారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన వారిలో,లోక్కుంట్ల ప్రవీణ్ జనగామ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు,బొట్ల భాస్కర్,నాగారం మాజీ సర్పంచ్,చిటుకుల వెంకటేష్ వడిచెర్ల మాజీ ఉప సర్పంచ్,కోతి రాములు గ్రామ శాఖ అధ్యక్షుడు,దేవరాయ రాజు మండల సోషల్ మీడియా కన్వీనర్,ఎర్ర క్రాంతి, బొట్ల లవన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, బుషిగంపల ఆంజనేయులు,వీరితో పాటు పార్టీ ముఖ్య కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు మరియు బంధుమిత్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## నాగర్ కర్నూల్ చిన్నారి ఘటన మాయనిమచ్చ

- రజక సంఘం నాయకుడు రాచకొండ మధు



దంతాలపల్లి,ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవల్లో రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటన మానవత్వానికి మాయనిమచ్చ అని రజక సంఘం నాయకుడు కుమ్మరికుంట్ల గ్రామ వార్డు సభ్యుడు రాచకొండ మధు అన్నారు. బుధవారం ఘటన గురించి మాట్లాడుతూ బాధిత చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని, పసిపాప ప్రాణాలు తీసిన అంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. రజక సంఘం తరఫున రజక చిన్నారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు, చిన్నారి మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని కోరారు.

## మృతుడు మారేడు గోడ బిక్షపతి చేసిన సేవలు మరువలేనివి

- బిక్షపతి కుటుంబానికి 21,532 రూపాయల ఆర్థిక సాయం
- గౌడ సంఘం అధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్



ఆత్మకూరు ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామం లో ఇటీవల మరణించిన మారేడు గోడ బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన గౌడ కులస్తులు .20 సంవత్సరాల నుండి సేవలు అందించిన బిక్షపతి కుటుంబానికి రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామి గౌడ సంఘం తరఫున ఆర్థిక సాయం అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బిక్షపతి గౌడ సంఘానికి గత 20 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందించారు అన్నారు. 21 532 రూపాయలు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య ,ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్ ,మాజీ జెడ్పిటిసి రాధిక రాజు, ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ,కక్కెర్ల బాలకృష్ణ, బత్తిని జగన్ ,బత్తిని వీరస్వామి ,కక్కెర్ల కుమారస్వామి చిన్న ,కక్కెర్ల నాగేష్ గౌడ్ ,రాజు గౌడ్ ,కుమారస్వామి ,తడక భాస్కర్, బబ్బులు ,శ్రీనివాస్ బబ్బురు ,సాంబశివుడు ధర్మపురి రాజు తదితరులు పాల్గొన్నారు

# కెనాల్ పూడ్చివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- స్పందించిన ఎస్ఆర్ఎస్పి అధికారులు
- గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి
- గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న





దంతాలపల్లి,ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): ఎస్ఆర్ఎస్పి కెనాల్ పూడ్చివేతపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా సంబంధిత అధికారులు స్పందించినట్లు బొడ్లాడ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న బుదవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ ముఖ్య కాలువ నుండి 7 ఎల్ 1 ఆర్ 7ఎల్ ఉప కాలువ గోప్యతండా నుండి గ్రామ కొండలమ్మ చెరువుకు వెళ్ళు కాలువను కొందరు రైతులు పూడ్చగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఎస్సారె-స్పీ అధికారులు డిఈ వినయ్,ఏఈలు భరత్,శ్యాం ప్రసాదులు సంఘటన స్థలానికి వచ్చి సంబంధిత రైతులతో మాట్లాడి యధావిధిగా కెనాల్ ద్వారా కొండలమ్మ చెరువుకు నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అందరు సమన్వయంతో గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# కుల హత్య సిగ్గుచేటు

- దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

దంతాలపల్లి, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పాపపై కుల దురహంకారంతో దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో బుదవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన వీరన్న మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు ఓట్ల ద్వారా అధికారం కోసం ప్రజల మధ్య కుల,మత ఉన్మాదాలను రెచ్చగొొడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందు జీవితం ఆరిపోయిందని అన్నారు. ప్రజల మధ్య విభజన రేఖను గీస్తూ వివిధ ప్రచార ప్రసార మాధ్యమాల ద్వారా మా కులం గొప్పది అంటే మా మతం గొప్పది అంటూ కుల ఉన్మాదం పెంచుకుటున్న ప్రజలలో కనీస ప్రజాస్వామిక చైతన్యాన్ని అందించడంలో పాలక పార్టీలు ఘోరంగా విఫల మైనాయని అన్నారు. రెండు నెలల పసికందు మరణానికి బాధ్యులైన కుల దురహంకారులకు కఠిన శిక్ష విధించాలని భవిష్యత్తులో ఇలాంటి అనాగరిక చర్యలు జరగకుండా ప్రభుత్వాలు, అధికారులు నిర్మూలన చైతన్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. మతం పేరుతో ప్రజలను చీల్చుతున్న కొన్ని పార్టీలు మత అగ్రకుల దృహంకారం పండగ విప్పిన కాటు వేస్తుంటే ఈ మత పరిరక్షకులు మతం పేరుతో పబ్బం గడుపుకుంటు న్నావాళ్ల అడ్రస్ లేకుండా దొంగ మౌనాన్ని పాటిస్తున్నారని ఆయన ఆరోపించారు. కులాలేవైనా మతాలేవైనా శ్రమ చేసే వారంతా తమపై సాగుతున్న దోపిడికి వ్యతిరేకంగా వర్గ స్పృహతో చైతన్యవంతమై పోరాటాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు నెలల పసిక అందుకు నివాళులు అర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, రాజేశ్వర్ రెడ్డి,మండల నాయకులు కొమ్మన బోయిన వెంకన్న, గ్రామ కార్యదర్శి సిగ్గం పెద్దయాకయ్య, పి వై ఎల్ నాయకులు మధుకర్ గండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తామే స్వయంగా ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలను భోదించారు. తరగతి గదిలో విద్యార్థులను నిశ్శబ్దంగా ఉంచి పాఠాలు భోదించడం ఎంత కష్టమో తాము ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించినప్పుడు అర్థమైందని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా సిద్దు, హెడ్మాస్టర్ గా నీరజ్, స్కూల్ చైర్మన్ గా ఎండి సోనీ వ్యవహరించారు. కార్యక్రమంలో చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన టిఫిన్ బాక్సులు, గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, విశిష్ట ముఖ్యఅతిథిగా, వార్డు సభ్యులు ఎండి నూర్జహాన్ రహీం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర చారి, రేవతి, సారంగపాణి, వైడూర్యం, బాలరాజు, యాకన్న, నిర్మల మరియు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.

## చదువులోనే కాదు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎంపీడీవో సింగరపు కుమార్
- ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి క్రీడా పోటీలు



నెల్లికుదురుఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) : క్రీడల పట్ల ప్రతి విద్యార్థి ఉత్సాహం కనబరచాలని క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీడీవో సింగరపుకుమార్ అన్నారు. బుధవారం కేంద్రప్రభుత్వం మేరా యువభారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ అధ్యక్షతన క్రీడా పోటీలను ఎంపీడీవో సింగరపుకుమార్,సర్పంచ్ పులివెంకన్నముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంపిడీఓ సింగారపు కుమార్ మాట్లాడుతూక్రీడల పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల మానసిక ఉల్లాసం,శారీరకఉత్సాహం కలుగుతుందని అన్నారు. నెల్లికుదురు బ్లాక్ లో గెలుపొందిన క్రిడాకారులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు స్వాగతం పలుకుతూ మీరందరూ కూడా బ్లాక్ స్థాయిలో ఏ విధంగా అయితే అర్హత సాధించి జిల్లాస్థాయి వరకు వచ్చారుఅదేవిధంగా జిల్లాస్థాయిక్రీడాపోటీలకు అర్హత సాధించాలని మనస్పూర్తిగాకోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర్, ఇతర బ్లాక్‌ల నుంచివచ్చిన క్రీడాకారు లు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో లైవ్ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స

## - ఐఏఎస్ అకాడమిక్ ప్రోగ్రామ్ విజయవంతం



వరంగల్ ,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య, మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ప్రతిష్టాత్మకమైన ఐఏఎస్ లైవ్ ఆర్థోపెడిక్ సర్జరీ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. నవీన్ కుమార్ బండా ఆధ్వర్యంలో ప్రత్యక్ష శస్త్రచికిత్స కేస్ ప్రదర్శన జరిగింది.కార్యక్రమంలో ఆధునిక ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స పద్ధతులు, జాయింట్ మేనేజ్‌మెంట్‌లో ఖచ్చితత్వం, మరియు ఆధునిక ట్రామా కేర్ విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. లైవ్ కేస్ ప్రెజెంటేషన్‌ను అకాడమిక్ పరిశీలన కోసం ప్రసారం చేయడంతో పాల్గొన్న వైద్యులు, నిపుణులు తాజా ఆపరేటివ్ పద్ధతులు, నిర్ణయాత్మక విధానాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు.డా. నవీన్ కుమార్ బండా శస్త్రచికిత్సను దశలవారీగా వివరించడంతో పాటు, రోగి మూల్యాంకన విధానం, ఇన్‌ట్రా–ఆపరేటివ్ ప్లానింగ్, ఇంప్లాంట్ ఎంపిక, శస్త్రచికిత్స అనంతర పునరావాస ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. సెషన్‌లో మినిమల్లి ఇన్వేసివ్ టెక్నిక్స్, వేగవంతమైన రికవరీ ప్రోటోకాల్‌లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రోగులకు మెరుగైన ఫంక్షనల్ ఫలితాల సాధనపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కార్యక్రమానికి సీనియర్ వైద్యులు, ఆర్థోపెడిక్ నిపుణులు మరియు ఆరోగ్య రంగ ప్రతినిధులు హాజరై, ప్రాంతీయంగా ఇది ఒక ముఖ్యమైన అకాడమిక్ , క్లినికల్ మైలురాయిగా నిలిచింది. వైద్యుల మధ్య జ్ఞాన వినిమయం , శస్త్ర నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ బండా మాట్లాడుతూ, మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ప్రాంతంలో అత్యాధునిక ఆర్థోపెడిక్ చికిత్సను అందించడమే కాకుండా, నిరంతర వైద్య విద్యా కార్యక్రమాల ద్వారా అకాడమిక్ ప్రగతికి కట్టుబడి ఉందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

## - మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండలం మల్కపేట గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు.మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు మహిళా సమాఖ్య భవనం కీలక వేదికగా నిలుస్తుందన్నారు.మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్‌లు,ఆర్టీసీ బస్సులు,సోలార్ ప్లాంట్లు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వివిధ మహిళ సంఘాల అధ్యక్షులు సంఘాల సభ్యులు తో పాటుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, సర్పంచులు పెద్దాపురం ఎల్కటి రవి, అక్కంపేట ముద్దం సాంబయ్య ,మల్కపేట బుస పద్మ ,గూడెపాడు పరికి రమేష్ బాబు ,ఉపసర్పంచ్లు బుస్స శివ కుమార్, ఓరుగంటి కరుణాకర్ రెడ్డి ,నియోజకవర్గ కాంగ్రెస్ సేవాలాల్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, సభ్యులు ఎల్కటి రవి ,బిక్షపతి ,రఘుపతి, కాంగ్రెస్ నాయకులు కక్కెర్ల రాజు, మోరే పూర్ణచందర్ ,ఎండి బాబు మియా చిరు ,పరికి బిక్షపతి, రమేషు ,రాజు ,రవి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీకి బీరువా బహుకరణ



ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీరువాను బహూకరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ నేతృత్వంలో సుమారు రూ.6 వేల విలువైన బీరువాను మంగళవారం రాత్రి గ్రామపంచాయతీకి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మలిశెట్టి శోభన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.గ్రామాభివృద్ధి అనేది ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సహాయ సహకారాలు కార్యాలయ పనితీరును మరింత సమర్థవంతంగా మార్చుతాయని తెలిపారు. గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన రికార్డులు, దస్త్రాలను భద్రపరచుకోవడంలో ఈ బీరువా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సేవాభావంతో ముందుకు వస్తుండటం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ సంక్షేమానికి తోడ్పడాలని కోరారు. గ్రామ ప్రజల తరపున లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్ సి వెంకటరెడ్డి, పాస్ట్ జెడ్ సీలు చిర్ర యకాంతం గౌడ్, యర్నం శ్రీరాములు, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, పంచాయతీ కార్యదర్శి వాణి, హెచ్ఎం భాస్కర్ రెడ్డి, బెజ్జం ప్రేమ్ కుమార్, మారం సమ్మిరెడ్డి, వేముల శ్రీనివాస్, మామిడి సోమయ్య, గాజుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లకు కూడా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలి

## – వార్డ్ మెంబర్ల మండల కన్వీనర్ సంతోష్



నెల్లికుదురు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్(సూర్య) గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసే వార్డు మెంబర్లకు కూడాప్రభుత్వం వేతనాలు చెల్లించాలనివార్డు మెంబర్ల మండల కన్వీనర్ సంతోష్ నాయక్ అన్నారు. మండలంలోని బోటి మీది తండాకు చెందిన వార్డు సభ్యులు వంకుడోత్ సంతోష్ నాయక్ బుధవారంసూర్య ప్రతినిధితో అయన మాట్లాడుతూ గ్రామాలలో ఏఅభివృద్ధి జరగాలన్న ప్రభుత్వం అందించే నిధులుఎంతపాత్ర పోషిస్తుందో వార్డు మెంబర్ల వార్డు కృషిఅంత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం స్పందించివార్డు మెంబర్లకు వేతనాలు చెల్లించే దిశగాకృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బయ్యారాన్ని నియోజకవర్గం చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన జేఏసి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 25. బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మంగళవారం జేఏసి నాయకులు తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.నియోజకవర్గాల విభజన జరిగితే బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ మండలాలను కలుపుతూ బయ్యారాన్ని గిరిజన నియోజకవర్గం గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నియోజకవర్గ సాధన కమిటీ చైర్మన్ బానోతు చందర్ నాయక్, కన్వీనర్ వర్స ప్రకాష్ దొర,భూక్య రవి నాయక్,కొమిరె సాకి,బానోతు మోహన్, ఎండి.సుభాన్, తమ్మిశెట్టి రాందాస్,మేకపోతుల నాగేశ్వరరావు, పండు నాయక్ పాల్గొన్నారు.

# రింగు రింగు బిళ్ళ ...రూపాయి దండ

## - పల్లెల్లో యువకులు,చిన్నారులు
## కోలాటాలు జాజిరి పాటలతో సందడి



దంతాలపల్లి, ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): రింగు రింగు బిళ్ల ...రూపాయి దండ, దండ కాదురా....తామర మొగ్గ,మొగ్గ కాదురా...మోదుగ నీడ,నీడ కాదురా...నిమ్మల బావి అంటూ చిన్నారులు యువకులు, కోలాటాలు జాజిరి పాటలతో కోలలను లయబద్ధంగా కొడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేస్తున్నారు.మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో బుదవారం జాజిరి ఆటలో చిన్నారులు కోలలు ఆట ఆడుతూ,పాటలు పాడారు. పండుగ ఏదైనా తెలంగాణ పల్లెల్లో దాని శోభ ప్రత్యేకంగా ఉంటుంది, పిల్లల నుంచి పెద్దల వరకు తమదైన సందడితో ఆ పండుగకు వన్నెతెస్తారు.ఫాల్గుణ మాసంలో వచ్చిన ఈ రంగుల పండుగ హోలీ గురించి చెప్పాలంటే కాముని పున్నం నేపథ్యంలో జాజిరి,కోలలు ఆడటం తరాలుగా వస్తున్న సంప్రదాయం. చిన్నారులు,యువకులు కర్రలు చేతబూని కోలాటం ఆడుతూ, జాజిరి పాటలు పాడుతూ ఇళ్ళ ముందుకు రాగానే ఆడపడుచులు తమకు తోచిన బియ్యం,డబ్బులు కానుకగా ఇస్తారు. ఇలా తొమ్మిది రాత్రులు ఆడుకొని చివరి రోజు కామ దహనం చేసి మరుసటి రోజు రంగులు చల్లుకుంటూ హోలి పండుగను జరుపుకుంటారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో ఇండ్ల ప్లాట్లు కోల్పోతున్నాం

## - ప్లాట్ల యజమానులకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు పనులు చేస్తే అడ్డుకుంటాం
## - సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్): జనగామ నుండి దుద్దెడ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 365 బి నిర్మాణంలో జనగామ పట్టణంలోని ఏకశిలా వద్ద ప్లాట్లను కోల్పోతున్న బాధిత ప్లాట్ యజమానులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎన్ హెచ్ రహదారి పనులు చేపడుతున్నారు.ఈపనులను అడ్డుకుంటామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత ప్లాటు యజమానులు రెండవ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడుతు జనగామ చుట్టుపక్కల గ్రామాల రైతులు పట్టణంలోని కార్మికులు చిన్న ఉద్యోగులు వారి భవిష్యత్తు కోసం పిల్లల భవిష్యత్తు కోసం అని పట్టణాలలో ప్లాటు కొనుక్కుంటే ఇప్పుడు రహదారుల అభివృద్ధి పేరుతో ప్లాట్లను గుంజుకుంటున్నారు. ప్రభుత్వం సరైన నష్టపరిహారం ఇవ్వడం లేదు.నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే పనులు చేపట్టాలని భూసేకరణ చట్టంలో నిబంధనలు ఉన్నాయని 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలు తుంగలో తొక్కి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.ఇది సరైన పద్ధతి కాదని అందుకోసం బాధితులకు నష్టపరిహారం ఇచ్చినాంకనే పనులు చేపట్టాలని లేకుంటే సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణకు దిగి బాధితుల పక్షాన నిలబడి పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సిపిఎం నాయకులు పోతునూరి కనుక చారి, డివైఎఫ్ఐ నాయకులు మోకు విప్లవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతిపై రజక సంఘం ఆగ్రహం

## - ముల్కనూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ సూర్య): నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గట్టు మల్లన్న జాతరలో జరిగిన అమానుష ఘటనపై రజక సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనలో చిన్నారి మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బుధవారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేవుడి దర్శనానికి వెళ్లిన నిరపరాధ కుటుంబంపై కేవలం తక్కువ కులానికి చెందినవారనే కారణంతో దాడి చేయడం దారుణమని ఖండించారు. చిన్నారి మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, తగిన నష్ట పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ర్యాలీలో రజక సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొని చిన్నారి మృతికి సంతాపం తెలిపారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తిచేయాలి

## - సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు
## - బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పృథ్వీరాజ్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ సూర్య ): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బీసీ కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేసి అర్హులైన పేదలకు అందించాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన కాలనీలో నిర్మాణం ప్రారంభించి మధ్యలోనే నిలిచిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి 41 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. అయితే పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోవడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. సంవత్సరాలు గడిచినా పనులు పునఃప్రారంభం కాకపోవడంతో పేద కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని పనులు పూర్తి చేయించి ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో 41 మంది లబ్ధిదారులతో కలిసి హనుమకొండ కలెక్టరేట్‌ను ముట్టడించి నిరసన చేపడతామని హెచ్చరించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిచేయడం ద్వారా నిరుపేదలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు.

# బంగారు పథకాన్ని సాధించిన అనిత చంద్రశేఖర్ కి ఘన సన్మానం



నెల్లికుదురు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్(సూర్య) ఇటీవల జరిగిన షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఫెడరేషన్ పోటీలలోలునావత్ అనిత చంద్రశేఖర్ బంగారు పథకాన్ని గెలవడంతో బుధవారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పడమటి గడ్డ తండాకి చెందినలునావత్ అనితకు గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి వెంకన్న గౌడ్ శాలువా కప్పి సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తన ప్రతిభతో తమ గ్రామ కీర్తిని దశ దిశలో చాటినందుకు అభినందించారు.వారి వెంటవార్డు సభ్యులు గుగులోతు మోహన్, యాకన్న, తిరుమలేష్, యాకన్న, శ్రీను పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల



నల్లబెల్లి ,ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య, మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మెరుగు నవ్య సతీష్ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు తొందరగా పూర్తి చేయాలని ఆయన మండల ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిల్లా మునీందర్ జెట్టి రామ్మూర్తి మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ చరణ్ సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి పంచాయతీ కార్యదర్శి రమేష్ సర్పంచ్లు సిద్ధ సంతోష్ పొదిళ్ళ వసంత భూక్యా బావుసింగ్ ఉప సర్పంచ్ మహమ్మద్ తహేర యాకుబ్ మలోత్ ప్రతాప్ మోర్తాల మనోహర్ మెరుగు శ్రీను గ్రామ కార్యకర్తలు చిర్ర నరేష్ మేరకు మధు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ప్రెస్టన్ ఆస్తుల పరిరక్షణకై జనగామ పట్టణ ప్రజలందరూ సహకరించాలి

## - ప్రెస్టన్ జోలికొస్తే ఊరుకోం





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్: జనగామ పట్టణంలో గల ప్రఖ్యాత ప్రెస్టన్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రెస్టన్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. ఎం. జాన్ హాజరై, ప్రెస్టన్ పాఠశాల స్థాపన, మిషనరీలు జనగామ మరియు హన్మకొండ ప్రాంతాల్లో చేసిన సేవలు, అలాగే మిషన్ ఆస్తుల వివరాల చరిత్రను విలేకరులకు వివరించారు. ప్రెస్టన్ ఆస్తుల పరిరక్షణకై జనగామ పట్టణ ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. 1989 సంవత్సరంలో ఐదు ప్రాంత సభ్యులు - డి. జయరాజు (కావలి), చి. యేసురత్నం (నల్గొండ), వి.ఎస్. మోసెస్ (గుంటూరు), కె. పాల్ (మార్కాపురం), జి. వందనం (ఒంగోలు) - ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్ (పి ఏ బి సి) పై దాఖలు చేసిన దీర్ఘకాలిక సి.ఎస్. నం.124 కేసు ఒక కీలక మైలురాయిని చేరుకుంది. 1994లో నంబర్ పొందిన ఈ కేసులో, పి ఏ బి సి నిధుల దుర్వినియోగం మరియు అనధికారిక ఆస్తి లావాదేవీలపై ఆరోపణలు చేయబడ్డాయి.

ముఖ్య పరిణామాలు: 1994లో మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ప్రకారం, పిటిషనర్లకు తెలియకుండా పి ఏ బి సి ఎలాంటి ఆస్తి లావాదేవీలు చేయకూడదని స్పష్టం చేసింది. 25-07-2000 తరువాత జరిగిన ఆస్తి అమ్మకాలు కోర్టు ధిక్కారంగా (కాంటెంప్ట్) ప్రకటించబడ్డాయి. జి.డి.డి. దివాకర్ అనధికారిక ఆస్తి విక్రయాలలో కీలక వ్యక్తిగా గుర్తించబడ్డారు. అమల్గమేషన్ అంశంపై దాఖలైన పిటిషన్ నం.109 ఉ 110 ప్రకారం, 03-05-1974న ధృవీకరణ జరగగా, 05-07-1974న రెండు కంపెనీ పిటిషన్లు ముగిసినట్లు నమోదు అయింది. అందువల్ల అమల్గమేషన్ అమలు కాలేదని, పి ఏ బి సి కు ఆస్తుల అమ్మకాలు మరియు రిజిస్ట్రేషన్లు చేసే హక్కు లేదని స్పష్టమైంది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో వెలువడిన వార్తల ప్రకారం జి.డి.డి. దివాకర్ అక్రమ విక్రయాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనేక దరఖాస్తులు మరియు విచారణల అనంతరం, 2019లో డి. అనిల్ రాజ్ మరియు డి. సునీల్ రాజు వాదిదారులుగా చేర్చబడ్డారు. అదేవిధంగా, ఓ ఎస్ ఏ నెం.69 ఆఫ్ 1999 (27-07-2004) ఉత్తర్వు ప్రకారం, కేసు తుది పరిష్కారం వరకు మరే ఇతర ఆస్తులను అమ్మకూడదని స్పష్టమైన ఆదేశం జారీ చేయబడింది. 19-12-2024 తేదీ తుది ఉత్తర్వు ద్వారా సి.ఎస్. నం.124 ఆఫ్ 1994 మరియు సంబంధిత పిటిషన్లపై తుది తీర్పు వెలువడింది. ఇది ఈ కేసులో ఒక కీలక పరిణామంగా నిలిచింది.

కార్యక్రమంలో పాల్గొన్న వారు: మిషన్ భూములు (సర్వేనెంబర్. 87, 88, 89) రక్షణ కోసం జిపిఏ హోల్డర్‌గా కె. ఎం. జాన్ ముందుండగా, దేవదానం, డమేరా జేమ్స్, బక్కా ప్రవీణ్, యేసుపాదం, వెంకటేష్, రాజారత్నం, తుడి ఆనంద్, సామ్యూల్ కరుణాకర్, రాజ్‌కుమార్ రోడ్రిక్స్ మరియు ఫీల్డ్ ఎల్డర్స్, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు. ఈ తీర్పు బాప్టిస్ట్ సంఘాల భవిష్యత్తు, మిషనరీ దర్శనం మరియు మిషన్ ఆస్తుల పరిరక్షణపై విస్తృత ప్రభావాన్ని చూపనుంది.

# కేశిరెడ్డిపల్లిలో గ్రామసభ



బచ్చన్నపేట, ఫిబ్రవరి 25మేజర్ న్యూస్( సూర్య) : బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో సర్పంచ్ ఆరె రవి కుమార్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారి మరమ్మతులు, గృహ లక్ష్మీ, పింఛన్‌ల మంజూరు తదితర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ మేరకు త్వరితగతిన తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. గతంలో వాటర్ ట్యాంక్ పైకి వెళ్లే త్రాగు పైపు శిథిలావస్థకు చేరడంతో వెంటనే నూతన పైపును అమార్చుమని సభలో తెలిపారు. వచ్చే వేసవిలో త్రాగునీటి విషయంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పక్కన పెట్టి ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలన్నారు. తడి పొడి చెత్త వేరు చేసి గ్రామ పంచాయతీ చెత్త వాహనానికి అందించాలన్నారు. ఆయా శాఖల సిబ్బంది తమ వివరాలను వెల్లడించారు. రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని వారు తప్పసరిగా చేయించుకోవాలని ఏఈఓ అజయ్ సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల రాజు, పంచాయతీ కార్యదర్శి నర్సింహా చారి, జడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వార్డు సభ్యులు, అంగన్వాడి అంజూమ్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వివోఏలు రమ్య నర్సింహులు, స్నేహ గ్రామైక్య సంఘం కార్యదర్శి కూరకుల విజయ, ఆశాలు రమ, సులోచన, బిపిఎం సుమ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుకు పరామర్శ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 25(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన విలేఖరి మాడుగుల రాజ్‌కుమార్‌ను బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి పృథ్వీరాజ్, ముత్తారం ఉపసర్పంచ్ మాట్ల హరికుమార్ బుధవారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం భీమా, వైద్య సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు.

# జిడబ్ల్యూఎంసి కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని

- ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి
- ఇందిరమ్మ ఇళ్లలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





వరంగల్ టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ఛాంబర్‌లో కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులుగా కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి రోజు సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ఫ్లోర్ లీడర్ ఛాంబర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను స్వయంగా విని వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని, స్పందనలో జాప్యం అస్సలు ఉండకూడదని అన్నారు. నగతంలో కాంగ్రెస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రస్తుతం అన్ని డివిజన్లకు, పార్టీ భేదం లేకుండా బిఆర్ఎస్, బిజెపి డివిజన్లకు కూడా సమానంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు స్థానం లేదని, ప్రజలే ప్రాధాన్యం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల అమలుపై కూడా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పశ్చిమ నియోజకవర్గం పూర్తిగా పట్టణ పరిధిలో ఉండటంతో చాలా మందికి ఇంటి స్థలాలు లేక ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని వివరించారు. ఇంటి స్థలం ఉన్న అర్హులు తమ పత్రాలను వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరూ డబ్బులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే వారు ఎంతటి వారైనా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి ప్రోత్సాహక బహుమానం ఇవ్వడమే కాకుండా, డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కార్పొరేటర్లతో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు యాదవ్, విజయలక్ష్మి సురేందర్, ఆనంద్, మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.